01-01-2021 **ప్రాత:మురళి** **ఓంశాంతి** **"బాప్ దాదా"** **మధువనం**

**"మధురమైనపిల్లలూ - మీరు పావన ప్రపంచంలోకి వెళ్ళాలి కావున కామం మహాశత్రువుపై విజయము పొందాలి, కామజీతులుగా, జగత్ జీతులుగా అవ్వాలి"**

**ప్రశ్న:-** ప్రతి ఒక్కరు తమ నడవడిక ద్వారా అందరికీ ఏ సాక్షాత్కారము చేయించగలరు?

**జవాబు:-** నేను హంసనా లేక కొంగనా? ఇది ప్రతి ఒక్కరు తమ నడవడిక ద్వారా అందరికీ సాక్షాత్కారము చేయించగలరు ఎందుకంటే హంసలు ఎప్పుడూ ఎవ్వరికీ దుఃఖమునివ్వవు. కొంగలు దుఃఖమునిస్తాయి, అవి వికారీగా ఉంటాయి. పిల్లలైన మీరిప్పుడు కొంగల నుండి హంసలుగా అయ్యారు. అందరినీ పారసబుద్ధి కలవారిగా తయారు చేయడమనేది పారసబుద్ధి కలవారిగా తయారయ్యే పిల్లలైన మీ కర్తవ్యము.

**ఓంశాంతి.** ఓంశాంతి అని అన్నప్పుడు మన స్వధర్మము గుర్తుకొస్తుంది. ఇంటి స్మృతి కూడా కలుగుతుంది. కానీ ఇంట్లోనే కూర్చుని ఉండిపోకూడదు. మీరు తండ్రి పిల్లలు కావున మీ స్వర్గాన్ని కూడా మీరు స్మృతి చేయవలసి ఉంటుంది. కావున ఓం శాంతి అని అనడంతో మొత్తం జ్ఞానమంతా బుద్ధిలోకి వచ్చేస్తుంది. ఆత్మనైన నేను శాంత స్వరూపాన్ని, శాంతి సాగరుడైన తండ్రి సంతానాన్ని. ఏ తండ్రి అయితే స్వర్గ స్థాపన చేస్తారో, ఆ తండ్రియే మనల్ని పవిత్రంగా, శాంతి స్వరూపులుగా చేస్తారు. ముఖ్యమైన విషయము పవిత్రత. ప్రపంచమే పవిత్రంగా మరియు అపవిత్రంగా అవుతుంది. పవిత్ర ప్రపంచములో వికారులు ఒక్కరు కూడా ఉండరు. అపవిత్ర ప్రపంచంలో 5 వికారాలున్నాయి, అందుకే దీనిని వికారీ ప్రపంచమని అంటారు. అది నిర్వికారీ ప్రపంచము. నిర్వికారీ ప్రపంచము నుండి మెట్లు దిగుతూ-దిగుతూ మళ్ళీ కిందకు వికారీ ప్రపంచములోకి వస్తారు. అది పావన ప్రపంచము, ఇది పతిత ప్రపంచము. అది పగలు, సుఖము. ఇది భ్రమించే రాత్రి. వాస్తవానికి రాత్రి వేళలో ఎవరూ భ్రమించరు కానీ భక్తిని భ్రమించడం అని అంటారు.

పిల్లలైన మీరిప్పుడు సద్గతిని పొందేందుకు ఇక్కడకు వచ్చారు. మీ ఆత్మలో అన్నీ పాపాలే ఉండేవి, 5 వికారాలు ఉండేవి. అందులో కూడా ముఖ్యమైనది కామ వికారము, దీని ద్వారానే మనుష్యులు పాపాత్ములుగా అవుతారు. మేము పతితులము మరియు పాపాత్ములము కూడా అని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఒక్క కామ వికారము కారణంగా అన్ని అర్హతలు పాడైపోతాయి, అందుకే కామమును జయిస్తే మీరు జగత్ జీతులుగా అనగా కొత్త విశ్వానికి యజమానులుగా అవుతారని తండ్రి చెప్తారు. కావున లోలోపల అంతటి సంతోషముండాలి. మనుష్యులు పతితులుగా అయినప్పుడు ఏమీ అర్థము చేసుకోరు. ఏ వికారమూ ఉండకూడదని తండ్రి అర్థం చేయిస్తారు. ముఖ్యమైనది కామ వికారము, దీని వలన ఎన్ని గొడవలు జరుగుతూ ఉంటాయి. ఇంటింటిలోనూ ఎంత అశాంతి, హాహాకారాలు జరుగుతూ ఉంటాయి. ఈ సమయంలో ప్రపంచంలో హాహాకారాలు ఎందుకున్నాయి? ఎందుకంటే వారు పాపాత్ములు. వికారాల కారణంగానే అసురులని అంటారు. ఈ సమయంలో ప్రపంచంలో పనికొచ్చే వస్తువేదీ లేదని, విశ్వానికి నిప్పు అంటుకోనున్నదని ఇప్పుడు మీరు అర్థము చేసుకుంటారు. ఈ కళ్ళ ద్వారా ఏమేమి చూస్తున్నారో, వాటన్నింటికీ నిప్పు అంటుకుంటుంది. ఆత్మకైతే నిప్పు అంటుకోదు. ఆత్మ సదా ఇన్స్యూర్ చేయబడినట్లే, సదా జీవిస్తూ ఉంటుంది. ఆత్మను ఎప్పుడైనా ఇన్స్యూర్ చేయిస్తారా? శరీరాన్ని ఇన్స్యూర్ చేయడం జరుగుతుంది. ఆత్మ అవినాశీ. ఇది ఆట అని పిల్లలకు అర్థం చేయించడం జరిగింది. ఆత్మ అయితే పైన ఉంటుంది, అది 5 తత్వాలకు పూర్తిగా వేరుగా ఉంటుంది. 5 తత్వాలతో పూర్తి ప్రపంచమంతటి సామాగ్రి తయారవుతుంది. ఆత్మ అయితే అలా తయారవ్వదు. ఆత్మ సదా

ఉంటుంది. కేవలం పుణ్యాత్మగా, పాపాత్మగా అవుతుంది. పుణ్యాత్మ, పాపాత్మ అన్న పేర్లు ఆత్మకే ఉంటాయి. 5 వికారాల వలన ఎంత అశుద్ధంగా అయిపోతారు. ఇప్పుడు పాపాల నుండి విడిపించేందుకు తండ్రి వచ్చారు. వికారాలే క్యారెక్టర్ (నడవడిక) ను పూర్తిగా పాడు చేస్తాయి. క్యారెక్టర్ అని దేనినంటారో కూడా వారు అర్థము చేసుకోరు. ఇది ఉన్నతోన్నతమైన ఆత్మిక గవర్నమెంట్. పాండవ గవర్నమెంట్ అని అనకుండా, మీది ఈశ్వరీయ గవర్నమెంట్ అని అనవచ్చు. మేము ఈశ్వరీయ గవర్నమెంట్ అని మీరు భావిస్తారు. ఈశ్వరీయ గవర్నమెంట్ ఏం చేస్తుంది? ఆత్మలను పవిత్రంగా చేసి దేవతలుగా తయారుచేస్తుంది. లేదంటే దేవతలు ఎక్కడ నుండి వస్తారు? వీరు కూడా మనుష్యులే కానీ దేవతలుగా ఎలా అయ్యారు, వారిని అలా ఎవరు తయారుచేశారు అన్నది ఎవరికీ తెలియదు. దేవతలైతే స్వర్గంలోనే ఉంటారు. మరి వారిని స్వర్గవాసులుగా ఎవరు తయారుచేశారు? స్వర్గవాసులే మళ్ళీ తప్పకుండా నరకవాసులుగా అవుతారు, వారే మళ్ళీ స్వర్గవాసులుగా అవుతారు. ఈ విషయాలు మీకు కూడా ఇంతకు ముందు తెలియదు, అటువంటప్పుడు ఇతరులకు ఎలా తెలుస్తుంది! ఈ డ్రామా తయారై ఉన్నదని, వీరందరూ పాత్రధారులని ఇప్పుడు మీరు అర్థము చేసుకున్నారు. ఈ విషయాలన్నీ బుద్ధిలో ఉండాలి. చదువు బుద్ధిలో ఉండాలి కదా, మరియు పవిత్రంగా కూడా తప్పకుండా అవ్వాలి. పతితులుగా అవ్వడం చాలా చెడ్డ విషయం. ఆత్మనే పతితంగా అవుతుంది. పరస్పరములో పతితులుగా అవుతారు. పతితులను పావనంగా చేయడమే మీ వ్యాపారము. పావనంగా అయితే పావన ప్రపంచములోకి వెళ్తారు. ఇది ఆత్మ అర్థం చేసుకుంటుంది. ఆత్మ లేకపోతే శరీరము కూడా నిలవదు, రెస్పాన్స్ లభించదు. మేము వాస్తవానికి పావన ప్రపంచంలో నివసించేవారమని ఆత్మకు తెలుసు. మీరు పూర్తి తెలివిహీనులుగా ఉండేవారని ఇప్పుడు తండ్రి అర్థము చేయించారు, అందుకే పతిత ప్రపంచానికి అర్హులుగా అయ్యారు. ఎంతవరకైతే పావనంగా అవ్వరో, అంతవరకు స్వర్గానికి అర్హులుగా అవ్వలేరు. స్వర్గంతో పోల్చడం కూడా సంగమయుగములో జరుగుతుంది. అక్కడ ఇలా పోల్చలేరు. ఈ సంగమయుగములోనే మీకు పూర్తి జ్ఞానమంతా లభిస్తుంది. పవిత్రంగా అయ్యేందుకు ఆయుధము లభిస్తుంది. పతితపావన బాబా, మమ్మల్ని ఇలా పావనంగా తయారుచేయండి అని ఒక్కరిని మాత్రమే అనడం జరుగుతుంది. వీరు స్వర్గానికి యజమానులు కదా. మనమే స్వర్గానికి యజమానులుగా ఉండేవారమని, 84 జన్మలు తీసుకుని పతితంగా అయ్యామని మీకు తెలుసు. శ్యామము మరియు సుందరము, వీరి పేరు కూడా అలాగే పెట్టారు. కృష్ణుని చిత్రాన్ని నల్లగా తయారుచేస్తారు కానీ దాని అర్థము తెలియదు. కృష్ణుని గురించి కూడా మీకు ఎంత స్పష్టమైన వివరణ లభిస్తుంది. ఇందులో రెండు ప్రపంచాలుగా చేసేశారు. వాస్తవానికి రెండు ప్రపంచాలు లేనే లేవు. ప్రపంచము ఒక్కటే ఉంది. అదే కొత్తగా మరియు పాతదిగా అవుతుంది. మొదట చిన్న పిల్లలు కొత్తగా ఉంటారు, తర్వాత పెద్దవారై ముసలివారిగా అవుతారు. ఇవి అర్థం చేయించేందుకు మీరు ఎంతగా తల బాదుకుంటారు, మీ రాజధానిని స్థాపన చేసుకుంటున్నారు కదా. లక్ష్మీనారాయణులు అర్థము చేసుకున్నారు కదా. అర్థం చేసుకోవడం ద్వారా ఎంత మధురంగా అయ్యారు. ఎవరు అర్థము చేయించారు? భగవంతుడు. యుద్ధము మొదలైనవాటి విషయమేమీ లేదు. భగవంతుడు ఎంత వివేకవంతుడు, వారు నాలెడ్జ్ ఫుల్. వారు ఎంత పవిత్రమైనవారు. శివుని చిత్రము ఎదురుగా వెళ్ళి అందరూ నమస్కరిస్తారు కానీ వారు ఎవరు, ఏం చేస్తారు అనేది ఎవరికీ తెలియదు. శివకాశి విశ్వనాథ గంగ..... అని కేవలం నామమాత్రంగా అంటూ ఉంటారు. దాని అర్థం ఏమాత్రం తెలియదు. అర్థం చేయిస్తే, మీరు మాకేం అర్థం చేయిస్తారు, మేము వేదశాస్త్రాలు మొదలైనవన్నీ చదివామని అంటారు. కానీ రామరాజ్యమని దేనినంటారు అనేది కూడా ఎవ్వరికీ తెలియదు. రామరాజ్యమని సత్యయుగ కొత్త ప్రపంచాన్ని అంటారు. మీలో కూడా ధారణ చేసేవారు నంబరువారుగా ఉన్నారు. పూర్తిగా రాతిబుద్ధి కలవారిగా అయినందుకు చాలా మంది మర్చిపోతారు కూడా. ఎవరైతే పారసబుద్ధి కలవారిగా తయారయ్యారో, వారి పని ఇతరులను కూడా పారసబుద్ధి కలవారిగా తయారుచేయడం. రాతిబుద్ధి కలవారి నడవడిక అలాగే కొనసాగుతుంది, ఎందుకంటే

హంసలు మరియు కొంగలు ఉంటాయి కదా. హంసలు ఎప్పుడూ ఎవ్వరికీ దుఃఖమునివ్వవు. కొంగలు దుఃఖమునిస్తాయి. చాలా మంది యొక్క నడవడిక కొంగ వలె ఉంటుంది, వారిలో అన్ని వికారాలు ఉంటాయి. ఇక్కడకు కూడా అలాంటి వికారులు చాలామంది వస్తారు, వారిని అసురులని అంటారు. వారిని గుర్తించలేము. చాలా సెంటర్ల వద్దకు కూడా వికారులు వస్తారు, మేము బ్రాహ్మణులమని సాకులు చెప్తారు కానీ అంతా అసత్యమే. దీనిని అసత్య ప్రపంచమని అంటారు. ఆ కొత్త ప్రపంచము సత్యమైన ప్రపంచము. ఇప్పుడిది సంగమయుగము. ఎంత తేడా ఉంటుంది. ఎవరైతే అసత్యము చెప్తారో, అసత్యమైన పనులు చేస్తారో, వారు థర్డ్ గ్రేడ్ గా తయారవుతారు. ఫస్ట్ గ్రేడ్, సెకెండ్ గ్రేడ్ కూడా ఉంటుంది కదా.

పవిత్రతకు కూడా పూర్తి ఋజువునివ్వాలని తండ్రి చెప్తున్నారు. వీరిద్దరూ కలిసి ఉంటూ కూడా పవిత్రంగా ఉండడం అసాధ్యమని ఎంతోమంది అంటారు. కావున పిల్లలు అర్థము చేయించవలసి ఉంటుంది. యోగబలము లేనందుకు ఇంత సహజమైన విషయాన్ని కూడా పూర్తిగా అర్థము చేయించలేకపోతారు. ఇక్కడ భగవంతుడు మమ్మల్ని చదివిస్తున్నారన్న విషయాన్ని వారికి ఎవ్వరూ అర్థము చేయించరు. పవిత్రంగా అయినట్లయితే మీరు 21 జన్మల కొరకు స్వర్గానికి యజమానులుగా అవుతారని వారు చెప్తారు. అది పవిత్రమైన ప్రపంచము. పవిత్రమైన ప్రపంచంలో పతితులెవ్వరూ ఉండజాలరు. 5 వికారాలే ఉండవు. అది నిర్వికారీ ప్రపంచము. ఇది వికారీ ప్రపంచము. మాకు సత్యయుగపు రాజ్యాధికారం లభిస్తుంది అన్నప్పుడు, మేము ఈ ఒక్క జన్మ కోసం పావనంగా ఎందుకు అవ్వము! మనకు చాలా గొప్ప లాటరీ లభిస్తుంది కావున సంతోషము కలుగుతుంది కదా. దేవీ దేవతలు పవిత్రమైనవారు కదా. అపవిత్రుల నుండి పవిత్రంగా కూడా తండ్రియే తయారుచేస్తారు కావున మాకు ఈ టెంప్టేషన్ ఉందని తెలియజేయాలి. తండ్రియే ఇలా తయారుచేస్తారు. తండ్రి తప్ప ఇతరులెవ్వరూ కొత్త ప్రపంచాన్ని తయారుచేయలేరు. మనుష్యుల నుండి దేవతలుగా చేసేందుకు భగవంతుడే వస్తారు, వారు వచ్చేటటువంటి రాత్రికి మహిమ చేయబడుతుంది. జ్ఞానము, భక్తి, వైరాగ్యము అని కూడా అర్థము చేయించబడింది. జ్ఞానము మరియు భక్తి సగం, సగం ఉంటాయి. భక్తి తర్వాత వైరాగ్యము ఉంటుంది. ఇప్పుడిక ఇంటికి వెళ్ళాలి, ఈ శరీరమనే వస్త్రాన్ని వదిలేయాలి. ఈ ఛీ-ఛీ ప్రపంచంలో ఉండకూడదు. 84 జన్మల చక్రము ఇప్పుడు పూర్తయ్యింది. ఇప్పుడు వయా శాంతిధామము వెళ్ళాలి. మొట్టమొదట అల్ఫ్ (భగవంతుని) విషయాన్ని మర్చిపోకూడదు. ఈ పాత ప్రపంచం సమాప్తమవ్వనున్నదని కూడా పిల్లలు అర్థం చేసుకున్నారు. తండ్రి కొత్త ప్రపంచాన్ని స్థాపన చేస్తారు. స్వర్గాన్ని స్థాపన చేసేందుకు తండ్రి అనేక సార్లు వచ్చారు. నరకము వినాశనమైపోవాలి. నరకము ఎంత పెద్దది, స్వర్గము ఎంత చిన్నది. కొత్త ప్రపంచంలో ఒకే ధర్మముంటుంది. ఇక్కడ అనేక ధర్మాలున్నాయి. ఏక ధర్మాన్ని ఎవరు స్థాపించారు? బ్రహ్మా అయితే స్థాపించలేదు. బ్రహ్మాయే పతితము నుండి మళ్ళీ పావనంగా అవుతారు. పతితుల నుండి పావనులుగా అవుతారని నా కోసమైతే అనరు. పావనులుగా ఉన్నప్పుడు లక్ష్మీనారాయణులు అనే పేరు ఉంటుంది. బ్రహ్మా పగలు, బ్రహ్మా రాత్రి అని అంటారు. ఇతను ప్రజాపిత కదా. శివబాబాను అనాది రచయిత అని అంటారు. అనాది అన్న పదము తండ్రికి వర్తిస్తుంది. తండ్రి అనాది కావున ఆత్మలు కూడా అనాదియే, అలాగే ఆట కూడా అనాదియే. ఇది తయారై-తయారవుతున్న డ్రామా. స్వయంగా ఆత్మకు సృష్టి చక్రపు ఆదిమధ్యాంతాలు, దాని వ్యవధి గురించిన జ్ఞానము లభిస్తుంది. ఈ జ్ఞానాన్ని ఎవరిచ్చారు? తండ్రి ఇచ్చారు. మీరు 21 జన్మలకు సనాథులుగా అవుతారు, మళ్ళీ రావణ రాజ్యంలో అనాథులుగా అయిపోతారు. అక్కడి నుండే నడవడిక పాడైపోతుంది, అక్కడ వికారాలుంటాయి కదా. అంతేకానీ రెండు ప్రపంచాలు లేవు. స్వర్గము-నరకము అన్నీ కలిసే ఉంటాయని మనుష్యులు భావిస్తారు. ఇప్పుడు పిల్లలైన మీకు ఎంత స్పష్టంగా అర్థం చేయించబడుతుంది. ఇప్పుడు మీరు గుప్తంగా ఉన్నారు. శాస్త్రాలలో ఏమేమో వ్రాసేశారు. దారమంతా పూర్తిగా చిక్కుబడిపోయింది. తండ్రి తప్ప ఇంకెవ్వరూ దీనిని విప్పలేరు. మేము దేనికీ పనికిరాకుండా

ఉన్నాము, మీరు వచ్చి మమ్మల్ని పావనంగా చేసి మా నడవడికను సరిదిద్దండి అని వారినే పిలుస్తూ ఉంటారు. మీ నడవడిక ఎంతగా సరిదిద్దబడుతుంది. కొందరైతే పరివర్తన అయ్యేందుకు బదులుగా ఇంకా పాడైపోతారు. వారి నడవడిక ద్వారా కూడా తెలిసిపోతుంది. నేడు మహారథి హంసలుగా పిలువబడతారు, రేపు కొంగలుగా అయిపోతారు. ఆలస్యం అవ్వదు. మాయ కూడా గుప్తంగా ఉంది కదా. క్రోధమేమీ పైకి కనిపించదు. భౌ-భౌ అని అన్నప్పుడు అది బయటకొచ్చి కనిపిస్తుంది. తర్వాత ఆశ్చర్యవంతులై విని, వర్ణించినవారు, మళ్ళీ పారిపోతారు. ఎంతగా పడిపోతారు. పూర్తిగా రాయిలా అయిపోతారు. ఇంద్రప్రస్థపు విషయము కూడా ఉంది కదా. తెలియడమైతే తెలిసిపోతుంది. అందుకే అటువంటివారు సభలోకి రాకూడదు. జ్ఞానము కొద్దిగా విన్నాసరే స్వర్గములోకి తప్పకుండా వస్తారు. జ్ఞానము వినాశనమవ్వదు.

మీరు పురుషార్థము చేసి ఉన్నత పదవిని పొందాలని ఇప్పుడు తండ్రి అంటారు. ఒకవేళ వికారాలలోకి వెళ్తే, పదవి భ్రష్టమైపోతుంది. మీరు సూర్యవంశీయులుగా, చంద్రవంశీయులుగా అవుతారు, తర్వాత వైశ్యవంశీయులుగా, శూద్రవంశీయులుగా అవుతారు. ఈ చక్రము ఎలా తిరుగుతుంది అనేది మీకిప్పుడు అర్థమవుతుంది. వారు కలియుగం ఆయువును 40 వేల సంవత్సరాలని అంటారు. మెట్లు కిందకు దిగవలసి ఉంటుంది కదా. 40 వేల సంవత్సరాలు ఉన్నట్లయితే ఎంతోమంది మనుష్యులైపోతారు. 5 వేల సంవత్సరాలకే ఇంతమంది మనుష్యులున్నారు, తినడానికి తిండి కూడా లభించడం లేదు. మరి ఇన్ని వేల సంవత్సరాలలో ఎంత వృద్ధి జరుగుతుంది. కావున తండ్రి వచ్చి ఓర్పును ఇస్తారు. పతిత మనుష్యులైతే గొడవపడతారు. వారి బుద్ధి ఇటు వైపుకు రాజాలదు. ఇప్పుడు మీ బుద్ధి ఎంతగా మారుతుందో చూడండి, అయినా మాయ తప్పకుండా మోసము చేస్తుంది. ఇచ్ఛా మాత్రం అవిద్య (కోరిక అంటే ఏమిటో తెలియనివారిగా) అవ్వాలి. ఏదైనా కోరిక ఉంటే ఇక అంతా పోయినట్టే. పైసకు కొరగానివారిగా అయిపోతారు. మంచి-మంచి మహారథులను కూడా మాయ ఏదో ఒక రకంగా, ఎప్పుడో ఒకప్పుడు మోసం చేస్తూనే ఉంటుంది. అప్పుడు వారు హృదయాన్ని అధిరోహించలేరు. కొందరు లౌకిక తల్లిదండ్రుల హృదయాన్ని అధిరోహించరు. కొందరు పిల్లలైతే తండ్రిని కూడా హతమార్చేవారిగా ఉంటారు. కుటుంబాన్నే అంతం చేసేస్తారు. వారు మహాపాపాత్ములు. రావణుడు ఎలా చేసేస్తాడు, ఇది చాలా మురికి ప్రపంచము. దీనిపై ఎప్పుడూ మనసు పెట్టుకోకూడదు. పవిత్రంగా అయ్యేందుకు చాలా ధైర్యముండాలి. విశ్వ రాజ్యాధికారమనే ప్రైజు తీసుకునేందుకు పవిత్రత ముఖ్యమైనది, అందుకే మీరు వచ్చి మమ్మల్ని పావనంగా చేయండి అని తండ్రిని పిలుస్తూ ఉంటారు. అచ్ఛా.

మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండి నమస్తే.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మాయ మోసాల నుండి రక్షింపబడేందుకు ఇచ్ఛా మాత్రం అవిద్యగా (కోరిక అంటే ఏమిటో తెలియనివారిగా) అవ్వాలి. ఈ మురికి ప్రపంచముపై మనసు పెట్టుకోకూడదు.

2. పవిత్రత యొక్క పూర్తి ఋజువునివ్వాలి. పవిత్రత అన్నింటికన్నా ఉన్నతమైన క్యారెక్టర్. తమను తాము సరిదిద్దుకునేందుకు తప్పకుండా పవిత్రంగా అవ్వాలి.

**వరదానము:-** తమ ఏకాగ్ర స్వరూపం ద్వారా సూక్ష్మ శక్తి యొక్క లీలలను అనుభవం చేసే అంతర్ముఖీ భవ

ఏకాగ్రతకు ఆధారము అంతర్ముఖత. ఎవరైతే అంతర్ముఖులుగా ఉంటారో, వారు లోలోపలే సూక్ష్మ శక్తి యొక్క లీలలను అనుభవం చేస్తారు. ఆత్మలను ఆహ్వానించడం, ఆత్మలతో ఆత్మిక సంభాషణ చేయడం, ఆత్మల స్వభావ-సంస్కారాలను పరివర్తన చేయడం, తండ్రితో సంబంధాన్ని జోడింపజేయడం - ఈ విధంగా ఆత్మల ప్రపంచంలో ఆత్మిక సేవ చేసేందుకు ఏకాగ్రతా శక్తిని పెంచుకోండి, దీని ద్వారా అన్ని రకాల విఘ్నాలు స్వతహాగానే సమాప్తమైపోతాయి.

**స్లోగన్:-** సర్వ ప్రాప్తులను స్వయంలో ధారణ చేసి విశ్వమనే స్టేజిపై ప్రత్యక్షమవ్వడమే ప్రత్యక్షతకు ఆధారము.

**విశేష సూచన:-** ఈ జనవరి మాసం సాకార బాబా స్మృతుల మాసం, స్వయాన్ని సమర్థంగా చేసుకునేందుకు విశేషంగా అంతర్ముఖులుగా అయి సూక్ష్మ శక్తుల లీలలను అనుభవం చేయాలి. ఈ మాసమంతా తమ అవ్యక్త స్థితిలో ఉండాలి. మనసు మరియు నోటి యొక్క మౌనం పెట్టుకోవాలి.